నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 18, అక్టోబర్ 2023 | పేజీలు: 04




## సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో
# సీఎం కేసీఆర్ హైలైట్స్..

**సిరిసిల్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 17:**

- నా డెబ్బై ఏండ్ల జీవితంలో కనీసం ఒక వంద డెబ్బైసార్లు తిరిగిన జిల్లా సిరిసిల్ల.
- ఇక్కడ బంధుత్వాలు, బాంధవ్యాలు, ఆత్మీయతలు, ఎంతోమంది నా క్లాస్ మేట్స్ ఉన్న జిల్లా సిరిసిల్ల.
- అప్పర్ మానేరు నుంచి సిరిసిల్ల వరకు ఒక సజీవ జలధారగా మారింది.
- నలభై, యాభై ఏండ్ల కింద మానేరులో ఒక పాయలాగా బ్రహ్మాండంగా నీళ్లు కనిపించేవి.
- సమైక్య పాలనలో మిగతా 2లో..



## ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో
# బీఆర్ఎస్‌లోకి టీడీపీ నేతలు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 17:**

అభివృద్ధి అంటే బిఆర్ఎస్ పార్టీ తోటే సాధ్యంమని అది ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో మరీ సాధ్యమౌతుందని తెలుసుకొని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు పేర్ముల చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో కలవడం జరిగింది. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వగృహం నందు టిడిపి సీనియర్ నాయకులు కూన వేణుగోపాల్, కొండపల్లి వెంకటయ్యలు గులాబీ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారికి సాధారణంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మిగతా 2లో..



## ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లకు
# చట్టబద్ధత కల్పించాలి

- మాదిగల విశ్వరూప పాదయాత్రకు విశేష స్పందన
- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ
- సంఘీభావం తెలిపిన ఎంపీ పోతుగంటి రాములు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 17:**

శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు వచ్చే ఏడాది చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ఆయన చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు గ్రామ గ్రామం నుండి అశేష స్పందన లభిస్తుంది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల సమీపంలోని తల మిగతా 2లో..

## పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు
# కల్పించాలి

- అదనపు కలెక్టర్, ఎన్నికల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

**మహబూబాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబరు 17:**

జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు రెండు నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక వసతుల కల్పనపై అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా ఎన్నికల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని, వివిధ మండలాలు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, భద్రతా సిబ్బందికి,ఉద్యోగులకు మిగతా 2లో..






## ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లకు
# చట్టబద్ధత కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కొండపల్లిలో పాదయాత్ర నిర్వహిస్తున్న మందకృష్ణ మాదిగకు మద్దతుగా పలువురు ముందుకు వచ్చారు. అదేవిధంగా నాగర్కర్నూలు పార్లమెంటు సభ్యుడు పోతుగంటి రాములు మహాపాదయాత్రలో పాల్గొని మందకృష్ణ మాదిగ కు సంఘీభావం ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పాదయాత్రలో విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని ఆయనకు సంఘీభావం తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో
# బీఆర్ఎస్‌లోకి టీడీపీ నేతలు

(మొదటి పేజీ తరువాయి..)

నాయకులు మాట్లాడుతూ..... ఎన్నో సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న నాయకులను చూసాము కానీ అభివృద్ధి అంటే ఒక బీఆర్ఎస్ పార్టీలోని అన్ని వర్గాల ప్రజలకు సమపాలంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తో అచ్చంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన సాగునీరు రైతన్నలకు, ప్రజలకు అందించేందుకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇప్పటికే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేతోనే నియోజకవర్గ అన్ని విధాలుగా పచ్చబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్ననూర్ గ్రామ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, మద్దిమడుగు దేవస్థాన కమిటీ డైరెక్టర్, మన్ననూరు మాజీ ఎమ్మెల్యే నిమ్మల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షుడు పోల సతీష్, మహేందర్ గౌడ్, కప్పెర నిరంజన్ లతో పాటు మరి కొంతమంది పాల్గొన్నారు.



## సిరిసిల్ల ప్రజా ఆశీర్వాదసభలో
# సీఎం కేసీఆర్ హైలెట్స్..






(మొదటి పేజీ తరువాయి..)

మొత్తం నాశనం అయింది.

- నా చిన్నతనంలో నీళ్లు, రైస్ మిల్లులు ఎన్నో ఉండేవి. సమైక్య పాలకుల దౌర్జన్యాలు పెరుగుతున్నా కొద్దీ అవన్నీ మాయమైనాయి.
- అప్పర్ మానేరు ప్రాజెక్టుతోనే తెలంగాణ ఉద్యమ సభ కూడా జరిపాం.
- అప్పర్ మానేరు మత్తడి ఎండాకాలంలో కూడా దూకుతావుంటే అద్భుతమైన ఆత్మసంతృప్తి కలుగుతావుంది.
- ఉద్యమ సమయంలో ఒక రోజు మధ్యరాత్రి ప్రొ.జయశంకర్, నేను ఒక మీటింగ్ ముగించుకొని సిరిసిల్లా గుండా వెళ తుంటే కార్ల హెడ్ లైట్లలో గోడలమీద 'ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. చావులు పరిష్కారం కాదు..చావకండి' అనే రాతలు మేమిద్దరం కండ్లకు నీళ్లు తీసుకున్నం.
- 70 ఏండ్ల స్వతంత్రంలో ఇలాంటి వాల్ రైటింగ్ లు చూడాల్సి వచ్చింది.. ఈ సమైక్య రాష్ట్రంలో మనకెందుకీ బాధలని బాధపడ్డాం.
- నేను ఎంపీగా ఉన్నప్పుడు ఒకరోజు 7గురు చేనేత కార్మికులు చనిపోయినప్పుడు ఎంతో చలించి ఎవరూ చనిపోవద్దని రూ.50 లక్షల పార్టీ ఫండ్ ను ఇవ్వడం జరిగింది.
- కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే కావడం మీ అందరి అదృష్టం.
- చేనేత మంత్రిగా కూడా కేటీఆర్ యే ఉండటంతో అనేక మీటింగ్ లలో నాతో కొట్లాడి, అనేక రకాల పోరాటాలు చేసి చేనేత కార్మికులకు కావాల్సిన మరమగ్గాలు ఏర్పాటు, వాటి ఆధునీకరణకు డబ్బులు తెచ్చి చేనేత కార్మికుల పరిస్థితులు మార్చాడు.
- చేనేత కార్మికులను ఆత్మహత్యల పరిస్థితి నుంచి ఈరోజు చల్లగ బతికేందుకు కృషి చేసినందుకు కేటీఆర్ ను కూడా అభినందిస్తున్నాను.
- షోలాపూర్ ఏ విధంగా ఉందో సిరిసిల్లను కూడా అట్లాగే చేయాలని చేనేత వర్గానికే చెందిన ఎమ్మెల్సీ ఎల్.రమణ అడిగినట్లుగా మళ్లీ అధికారంలోకి రాగానే తప్పకుండా నేను, ప్రభుత్వం మీ వెంట ఉంటుందని హృదయపూర్వకంగా హామీనిస్తున్నాను.
- ప్రతి విషయన్నని నీచాతినీచంగా రాజకీయాలు చేసే చిల్లరగాళ్లు, కొందరు దుర్మార్గులు ఉంటరు. వాళ్లన్నరని చిన్నబోవద్దు. చేనేత కార్మికులు బతకాలె.
- చేనేత కార్మికులకు పని కల్పించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలకు కానుకలుగా రాష్ట్రంలోని కోటి మంది పేదలకు కొత్త చీరలు, కొత్త బట్టలను అందజేస్తున్నది.
- మూడు, నాలుగు వందల కోట్ల రూపాయలతో సిరిసిల్లలో చేనేత కార్మికులకు పనిదొరకడమే గాకుండా పేదలకు కొత్త బట్టలు కూడా అందుతున్నాయి.
- కొంతమంది దుర్మార్గులు బతుకమ్మ చీరలను కూడా కాలబెట్టి రాజకీయం చేస్తున్నరు.
- బతుకమ్మ చీరలు కేవలం చీరల కోసమే కాదు..ఇక్కడ ఉరిబెట్టుకొని, సచ్చిపోయి, అప్పులపాలైన చేనేత కార్మికుల బిడ్డల కన్నీళ్లు తుడిచేటటువంటి ఒక గొప్ప మానవతా దృక్పథంతో చేపట్టిన పథకం 'బతుకమ్మ చీరలు'.
- ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్ శ్రీకారం చుడితే, ఇది కావాలని, చేనేత కార్మికులను కాపాడుకోవాలని కేబినేట్ ఒప్పుకొని చేసాం.
- ఓట్ల కోసం అడ్డగోలు అబద్దాలు చెప్పకుండా మేనిఫెస్టోను చెప్పాం.
- కళ్యాణలక్ష్మి యాభైవేలతో ప్రారంభించి, తర్వాత డెబ్బై ఐదు వేలు, ఆ తర్వాత లక్ష వెయ్యి నూటపదహార్లకు పెంచుకున్నాం.
- పెన్షన్ ను మొదటి వెయ్యి రూపాయలు పెట్టుకొని, తర్వాత రెండు వేలకు పెంచుకున్నాం. ఇప్పుడు ఐదు వేలకు ప్రకటించుకున్నాం.
- మొదటి సంవత్సరంలో రెండు వేల పెన్షన్ ను మూడు వేలకు, తర్వాత సంవత్సరానికి ఐదొందలు పెంచుతూ ఐదు వేలకు పెంచుతాం.
- రైతుబంధు, ఇతర కార్యక్రమాలతో ఇవ్వాల మూడు కోట్ల టన్నుల వరి పండించి భారతదేశానికే అన్నం పెడుతున్నాం.
- సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు ఖాళీ జాగా లేకుండా పచ్చని పంట పొలాలతో వరి ఉంది.
- తెలంగాణ ప్రజలందరూ కూడా సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.
- అనేకమైన అబద్దాలతో, మోసపు మాటలు చెబుతూ ఆపదమొక్కులు మొక్కుతూ వచ్చే వాళ్లుంటరు.
- రామారావును పొగుడుకుంటే నన్ను నేను పొగుడుకున్నట్లు ఉంటది.
- రామారావు గుణగణాలు ఏందో నాకంటే మీకే ఎక్కువ తెలుసు.
- మీరూ, ఆయన కలిసి పనిచేస్తున్నరు కాబట్టి నేను రామారావును పొగిడే అవసరం లేదు.
- భవిష్యత్తులో గొప్ప విద్యా కేంద్రంగా, నీళ్లు కూడా వచ్చాయి కాబట్టి మంచి ప్రాంతంగా సిరిసిల్ల అన్ని హంగులు ఏర్పడే విధంగా నేను చర్యలు తీసుకుంటాను.
- 3 సంవత్సరాలు మేధోమథనం చేసి రైతుల భూములు క్షేమంగా ఉండాలని ధరణి పోర్టల్ తెచ్చుకున్నాం.
- ఏ మండలంలోని వారికి ఆ మండలంలోనే పావు గంటలో రిజిస్ట్రేషన్ అయిపోతావుంది.
- గతంలో రిజిస్ట్రేషన్ ఎలా ఉండె..ఇప్పుడు ఎలా ఉందో మీ కండ్ల ముందు ఉంది.
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని పిసిసి అధ్యక్షుడు, సీఎల్పీ నాయకుడు, రాహూల్ గాంధీ కూడా ప్రకటించిండు. కాంగ్రెస్ పార్టీ గొడ్డలి మీ భుజమ్మీద పెట్టుకొని రెడీ గా ఉంది.
- మీ భూములపై అధికారాన్ని మీకే ఇచ్చినం.
- మీ బొటనవ్రేలు ముద్రలేకుండా మీ భూములను అమ్మే అధికారం గ్రామస్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎవరికీ లేకుండా చేశాం.
- పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయంటే ధరణియే కారణం.
- కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్లైతది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలె.
- తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్.
- ప్రతి ఇంటికి నల్లా నీరు ఇస్తున్నది ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ.
- కరెంటు 24 గంటలు ఉండాల్నా? లేక 3 గంటలు ఉండాల్నా?
- 60 కాంగ్రెస్ పాలనలో ఏనాడూ కరెంటు సక్కగ ఇయ్యలేదు.
- ధరణి పోతే.. మళ్లీ అధికారుల పెత్తనం
- చేనేతల కోసం కేటీఆర్ పోరాడుతున్నారు.
- సిరిసిల్లలో చేనేత కార్మికుల పరిస్థితి మార్చాం.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో వాసవీ మాత





◆ అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 17:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు వాసవి మాత భక్తులకు అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ, శ్రీనివాస సిండికేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో మంగళవారం గోపూజ, విశేష పూజ, అభిషేకాలు, సామూహిక కుంకుమా ర్చన, కార్యక్రమాలు నిర్వహించారు. సామూహి క పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మిడి దొడ్డి శ్యాంసుం దర్ మాట్లాడు తూ.. గత మూడు రోజులుగా ఉత్సవాలను అత్యంత వైభవోపే తంగా నిర్వహిం చేందుకు అన్ని విధాల దాతల సహాయ సహకా రాలు అందుతున్నాయని వారు తెలిపారు. ప్రతినిత్యం ప్రత్యేక భజన కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, తదితర భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రెండవ రోజు సాయంకాలం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు. స్వర్ణ భారతి కళానిలయం కల్వకుర్తి వారిచే మహిషాసుర మర్దిని నృత్య రూపకం, కూచిపూడి నృత్యం భక్తులను అలరించినట్లు అన్నారు. అనంతరం ఆవోపా ప్రతిభ అవార్డులను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు శ్రీనివాస సిండికేట్, వాసవి జర్నలిస్టు సిండికేట్, మహిళా సిండికేట్, సభ్యులు పలువురు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.







## పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి..)

అవసరమైన డ్రింకింగ్ వాటర్, విద్యుత్ సరఫరా, ర్యాంపులు, ఫర్నీచర్, టాయిలెట్స్ వసతుల యొక్క పనుల స్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలుపాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ రమాదేవి,తొర్రూర్ ఆర్వో నరసింహారావు, విద్యుత్ అధికారి నరేష్, ఎన్నికల ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.



## కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 17:

పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌటింగ్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ స్వీకరణ కు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు,పోలింగ్ మెటీరి యల్, పోలింగ్ బాక్స్‌లు, భద్రపరిచేం దుకు స్ట్రాంగ్ రూంకు సీసీ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికా రులు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లు కు ప్రవే శం, బారికెడింగ్, పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచ నలు చేశారు. ఈ నెల 20లోగా అందజేయా లని ఆర్వోలను ఆదేశించారు.ఈ తనిఖీ లో ఆర్వో ఎల్.అలివేలు, ఎన్నికల ప్రత్యేక అధికా రులు, ఎన్నికల సూపరింటెండెంట్ పవన్, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.





## పాలకుర్తి అసెంబ్లీ సీటు రజకులకు కేటాయించాలి

◆ ఏఐడీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 17:

రజకులకు పాలకుర్తి అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని అఖిల భారత ధోబి మహాసమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉల్లెంగుల యాదగిరి కోరారు. కాంగ్రెస్ ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్, కేరళ ఎంపీ కె.మురళీధరన్‌ను ఉల్లెంగుల యాదగిరి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఓబీసీ కేటగిరి, రజక సామాజిక వర్గానికి చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఎన్నికల స్టీరింగ్ ప్రతినిధిని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీసీల ఓట్లు అత్యధికమని, ఫలితాలను తారుమారు చేసే శక్తి బహుజన కులాల వారికి ఉందని యాదగిరి తెలిపారు. వీర నారి చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డలో రజక సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయిం చాలని కోరారు. కాంగ్రెస్ మధ్యప్రదేశ్ ఓబిసి విభాగం ఇన్చార్జిగా, ఐనవోలు దేవస్థానం బోర్డు మెంబర్‌గా, సికింద్రాబాద్ రైల్వే డివిజన్ సభ్యునిగా, సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ మెంబర్‌గా వ్యవహరించినట్లు గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తగా తనకు పాలకుర్తి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. పాలకుర్తిలో బీసీలకు అవకాశం కల్పిస్తే బహుజనులు అభివృద్ధి చెందుతారని తెలిపారు.





# ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలు నమోదు చేయాలి





■ జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక

**మహబూబాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 17:**

శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదు పై అకౌంటింగ్ బృందాలకు అవగాహన కార్యక్రమం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఖర్చుకు ఆధారాలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వీవింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్ కాల్ సెంటర్, స్టాటిటిక్ సర్వేలైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ మొదలగు బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో. అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూర్ ఆర్వో లు అలివేలు,నరసింహారావు, ఎం.సి.సి నోడల్ అధికారి నర్మద, ఎక్సైజ్ అధికారి కిరణ్, ఎన్నికల సూపరింటెండెంట్



---

## నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటాం

### ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉష దయాకర్‌రావు

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 17:**

నియోజకవర్గ ప్రజలను మంత్రి దయాకర్ రావు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉష దయాకర్ రావు అన్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో మృతుల కుటుంబాలను ఉషా దయాకర్ రావు పరామర్శించారు. తొర్రూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన కండక్టర్ జాటోత్ సోమ్లా నాయక్ కుటుంబాన్ని, మాటేడులో మంగళపల్లి యాకమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. కర్కాలకు చెందిన కడుదుల రామచంద్రారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని, చర్లపాలెంలో నక్క రామక్క కుటుంబాన్ని, హరిపిరాలలో బండారి యాదగిరి కుటుంబాన్ని ఉషమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలను మంత్రి దయాకర్ రావు కంటికి రెప్పలా కాపాడుకున్నారని, భవిష్యత్తులోనూ అదే రీతిన కాపాడుకుంటారని గుర్తు చేశారు. ఆపదలో ఉన్న వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. దయన్న మరో మారు గెలిస్తే నియోజకవర్గం రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా మారుతుందని తెలిపారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు దయాకర్ రావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాటేడు, కర్కాల, చర్లపాలెం సర్పంచ్ లు వల్లపు శోభా యాకయ్య, సేగ్యం సురేఖ సురేందర్, సట్ల నాగలక్ష్మి, ఎంపీటీసీలు ధీకొండ కవితా బిక్షపతి, వల్లపు గోపమ్మ మల్లయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



---

## ఎమ్మెల్యే గువ్వలపై కొత్త పాట

■ నాపై కొత్త పాట చిత్రీకరించిన వారికి ప్రత్యేక అభినందనలు

■ విడుదల చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు




**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 17:**

అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై అభిమానంతో అచ్చంపేట మండల పరిధిలోని ఆంజనేయులు తండ, దుబ్బ తండలకు చెందిన విజయ్ కుమార్ సింగర్ అలీలు నూతన కొత్త పాటలు అభిమానాన్ని చాటుకున్నారు. కొత్త పాట యొక్క వాల్ పోస్టర్లు ఎమ్మెల్యే విడుదల చేశారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు కొత్త పాట చిత్రీకరణ పాడిన పాటను వారితో కలిసి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విడుదల చేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనపై ప్రేమతో కొత్త పాటలు రాసి పాడిన ఇద్దరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

